విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, జూన్ 2023

నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు కలెక్టర్ చొరవ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కల్తీ విత్తనాలను, ఎరువులను అరికట్టేందుకు జిల్లాలో ఎరువుల విత్తనాల షాపులను ఆకస్మిక తనిఖీ చేయడం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నందుకు నంద్యాల సిపిఐ జిల్లా సమితి హర్షం వ్యక్తం చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ విత్తనాలు, ఎరువుల వల్ల పెట్టిన పెట్టుబడికి వేసిన పంట చేతికి రాక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న సంఘటన లు జరగడం జరిగిందని, సిపిఐ నంద్యాల జిల్లా సమితి అనేకమార్లు నకిలీ విత్తనాలను ఎరువులు అరికట్టాలని చెప్పి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసిన సందర్భాలలో జిల్లా కలెక్టర్ స్పందించి నేడు అన్ని ఎరువుల, విత్తనాల షాపులను తనిఖీ చేయడము రైతుల పాలిట వరమని కొనియాడారు. నంద్యాల జిల్లాలో కొంతమంది అవినీతి వ్యవసాయ అధికారుల వల్ల నకిలీ విత్తనాలు, మందులమ్మే వారితో కుమ్ముక్కై అవినీతికి పాల్పడుతూ రైతులను నట్టేట ముంచే సందర్భాల్లో ఎన్నో ఉన్నాయని అటువంటి తరుణంలో జిల్లా కలెక్టర్ నకిలీ విత్తనాలను మందులను అరికట్టడంలో చొరవ తీసుకొని షాపులను తనిఖీ చేయడం వల్ల నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టడంలో చొరవ చూపడము హర్షించదగ్గ విషయమన్నారు. నంద్యాల జిల్లాలో అధికార పార్టీ ఎంపి పోచ బ్రహ్మానందరెడ్డి నకిలీ విత్తనాల ముఠాకు నాయకత్వం వహించడం దుర్మార్గమని, పార్టీలకతీతంగా రైతులకు నష్టం కలిగించే వారిని ఎంతటి వారైనా వారి పైన చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని వారు కోరారు.

మిద్దెపల్లె నుండి కుటుంబాలు సీపీఐ లో చేరిక

విశాలాంధ్ర-డోన్ : డోన్ మండలం మిద్దెపల్లె గ్రామానికి చెందిన 6 కుటుంబాలు సీపీఐ పార్టీలో చేరాయి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో స్థానిక డోన్ నక్కి రామన్న భవనంలో ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సుంకయ్య మండల కార్యదర్శి ఎస్. పులిశేఖర్, సీపీఐ నాయకుడు న్యాయవాది జె.రవి మోహన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ ప్రాంతంలో సీపీఐ పేద ప్రజలకు అండగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటం చేసి ఎర్రజెండా విస్తరణ కోసం అనేక మందిని ప్రాణ త్యాగాలు చేసినటువంటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మిద్దెపల్లి గ్రామానికి చెందిన వసుంధరయ్యతో పాటు మరో ఐదు మంది చేరడం మంచి శుభ పరిణామం అన్నారు. ఇంకా అనేకమంది పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

వేధింపులు తాలేక మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని ఓబులాపురం గ్రామంలో భర్త వేధింపులు తాలలేక దిడ్డికాటి లక్ష్మీ ప్రసన్న(28) ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై నరేంద్ర తెలిపిన వివరాల మేరకు ఓబులాపురం గ్రామానికి చెందిన దిడ్డికాటి రాముడు కు బేతంచెర్ల మండలం బుగ్గాని పల్లెకు చెందిన లక్ష్మీప్రసన్నతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. లక్ష్మీ ప్రసన్నను భర్త తరచు వేధిస్తూ మానసికంగా చిత్రహింసలకు గురి చేసేవాడని శనివారం మధ్యాహ్నం ఇష్టానుసారంగా కొట్టి గాయాలు పాలు చేయడంతో మనస్థాపం చెందిన లక్ష్మీ ప్రసన్న క్రిమిసంహారక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిందని తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు లక్ష్మీ ప్రసన్న మృతి చెందిందని తెలిపారని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలికి ఒక కూతురు ఉంది. మృతురాలి తల్లి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల వైఖరిమార్చుకోవాలి

ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళకు న్యాయం చేకూర్చే విధంగా ప్రవర్తించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఏ.నారాయణమ్మ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 69వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక సాయిబాబా నగర్ లో ఉన్న సిపిఐ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 69వ వ్యవస్థాపన దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మహిళా క్రీడాకారులు దేశానికి పతాకాలు సాధించి ఎంతో కీర్తి, ప్రతిష్ట తీసుకువస్తే బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ మహిళలను లైంగికంగా వేధించాడన్నారు. ప్రధాని మోడీ బిజెపి ఎంపిపై చర్య తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం భేటీ బచావో, భేటీ పడేవో అనే నినాదం తీసుకొచ్చినా దాన్ని అమలు చేయడంలో బిజెపి పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా మహిళలకు అండగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య వారి సమస్యల పట్ల పోరాటాలు చేసేందుకు ముందుంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, నాయకురాలు లక్ష్మీదేవమ్మ, ఏఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లి : 2023 విద్యా సంవత్సరం 10వ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు బిసి గురెడ్డి, బీసీ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ శివారులోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఉదయం 9 గంటలకు బనగానపల్లె నియోజకవర్గంలో మొత్తం 54 ప్రభుత్వ పాఠశాలలకు మండల స్థాయిలో ప్రథమ స్థానం విద్యార్థికి 15000 పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం విద్యార్థి 5000 నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రముఖ సినీ నటుడు డాక్టర్ యస్ సుదర్శన్ హాజరై తన సందేశాన్ని విద్యార్థులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇందిరా నగర్ లోని ఓ పెట్రోల్ బంక్ నుంచి బయటకు వస్తున్న ట్రాక్టర్ ను గమనించకుండా బైక్ పై వెళ్తున్న శివ అనే వ్యక్తి బలంగా ఢీ కొనడంతో తీవ్ర రక్త స్రావం జరుగుతుంది. స్థానికులు హుటహుటీన ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రున్ని కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. బాధితుడు పరిస్థితి విషమంగానే ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

అవుకు ఎంపీడీవో బదిలీ

విశాలాంధ్ర - అవుకు : సాధారణ బదిలీలో భాగంగా అవుకు మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న అజాం ఖాన్ ను జిల్లా ఉన్నతాధికారులు కర్నూలుకు బదిలీ చేశారు. అవుకు మండల అభివృద్ధి అధికారి గా కర్నూలు జిల్లా గూడూరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న జి వెంకటేశ్వర్ రెడ్డిని అవుకు మండల అభివృద్ధి అధికారిగా బదిలీ చేశారు. దాదాపుగా మూడు సంవత్సరాలు ఎంపీడీవో గా అజాం ఖాన్ విధులు నిర్వహించారు. **వ్యవసాయ అధికారి బదిలీ....** అవుకు మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఈ ప్రసాదరావును నంద్యాల ఏవోగా, నంద్యాల వ్యవసాయ అధికారినిగా పనిచేస్తున్న స్వప్నికను అవుకు వ్యవసాయ అధికారిగా జిల్లా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఇక్కడ ఏవోగా 11 నెలలుగా విధులు నిర్వహించిన ప్రసాదరావు రైతులకు పలు సూచనలు సలహాలు చేస్తూ రైతుల ఆదరాభిమానాలను చురగొన్నారు.

కుటుంబానికి ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వెలుగోడు గండిపేట కాలనీకి చెందిన తెలుగు వెంకట రాముడు ఆకస్మిక మరణం చెందడంతో ఆయన భౌతిక కాయాన్ని బుడ్డా సందర్శించి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే వెలుగోడు అరుగులు కాలనీ నందు ఉన్న బంకు రఘు బంధువు ఇంటిలో రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి కోలుకుంటున్న సుధీర్ ను బుడ్డా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలి

- పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేయాలి
- భవన నిర్మాణ కార్మిక సమస్యల పరిష్కారించాలి
- 20న చలో విజయవాడ మహా ధర్నాకు సిద్ధం కండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య

విశాలాంధ్ర-డోన్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని,పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేయాలని,భవన నిర్మాణ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చలో విజయవాడ మహా ధర్నాకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య,ఏఐటీయుసి డోన్ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లయ్య , భవన కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం డోన్ పట్టణంలోని రాధాకృష్ణ పబ్లిక్ స్కూల్ ముందు ఏఐటీయూసీ ఆర్ సి సి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం సుధాకర్ నాయుడు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశాన్ని ఉద్దేశించి పి. సుంకయ్య మాట్లాడుతూ భవన కార్మికులకు రాష్ట్రంలో జగన్ గ్రహణం పట్టిందన్నారు. 2006 సంవత్సరంలో ప్రారంభమైన కార్మిక సంక్షేమ బోర్డు ఆనాడు 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకుని వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి 11 రకాల సౌకర్యాలు ఇచ్చారు కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2020 సంవత్సరంలో పథకంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆందోళన రూపంలో పరిష్కారం చేయాలని కోరితే లేబర్ కమిషనర్ ద్వారా సర్కులర్ 1214 జారీ చేసి కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు ఇవ్వకుండా ఆదేశాలు జారి చేశారన్నారు.ఆ రోజు నుండి నేటి వరకు ఒక క్లైమ్ ఇవ్వలేదు గుర్తింపు కార్డులు ఆపేశారు రాష్ట్రంలో 32 వేల మంది కార్మికులు క్లైములు పెండింగ్లో ఉన్నాయన్నారు. సంక్షేమ బోర్డులో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల కోసం 3 దఫాలుగా దాదాపు 1600 కోట్ల డబ్బులు వాడుకున్నారని, భవన నిర్మాణ కార్మిక రిజిస్ట్రేషన్ ఫీజు 110 రూపాయలు చొప్పున అలాగే 1% సెస్సు బిల్డర్ల దగ్గర వసూలు చేసిన డబ్బులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా పవర్ కార్పొరేషన్ కు ఎలా దారి మళ్లిస్తారు అని ప్రశ్నించారు. జీవో నెంబర్ 17 ద్వారా వాడుకున్నామని ఇది ఎలా సాధ్యం పార్లమెంటులో చట్టం చేసి రాష్ట్ర ప్రభుత్వం సొంత జీవోలు తెచ్చి వాడుకొని అధికారం ఉందా? కార్మికుల భవిష్యత్తు కోసం కట్టిన డబ్బులు సొమ్మును బుద్ధి ఉన్న ప్రభుత్వం వాడుకుంటుందా ఇది క్షమించరాని నేరం ప్రభుత్వం వాడుకున్న డబ్బులు సంక్షేమ నిధిలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు .అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ అంటూ ఇసుక లేకుండా చేశారు ఇసుక కొరత వలన పనులు లేక పూట గడవక అప్పుల పాలు అయి 32 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు వారికి ఒక్క రూపాయ కూడా సహాయం చేయలేదని మండిపడ్డారు. ఈ నెల 20న విజయవాడలో ధర్నా చౌక్ నందు మహా ధర్నా జరుగుతుందని ఈ మహా ధర్నాలో భవన నిర్మాణ కార్మికులందరూ కదలండి కదలించండి కార్మిక హక్కులు సాధనకై ఏఐటియుసి ఎర్రజెండా చేత పట్టండి ఐక్యంగా కదలిరండి అని పిలుపునిచ్చారు.అనంతరం ఏఐటియుసి భవనిర్మాణ ఆర్ సి సి వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ సలహాదారుగా పుల్లయ్య, గౌరవ అధ్యక్షులుగా యాడికి రహిమాన్ ,హుస్సేన్ అధ్యక్షుడిగా సుధాకర్ నాయుడు ప్రధాన కార్యదర్శిగా మోహన్ ఉపాధ్యక్షులుగా అర్జున్ ,కుమార్ సహాయ కార్యదర్శిగా విజయ్, సురేంద్ర, కోశాధికారిగా ఎస్ భాషా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో 100 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాలో మెడికల్ మాఫియా

- నిబంధనలు పట్టని మెడికల్ షాపులు
- మామూళ్ల మత్తులో ఔషధ నియంత్రణ శాఖ

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రిస్క్రిప్షన్ (మందుల చీటీ) లేకుండా ఫర్వాలేదు.. డాక్టర్ సిఫారసు జాన్తేనై.. వారు చెప్పిందే వేదం ..చేసేదే శాసనం ఆ మందు ఈ మందు అనే తేడా లేదు. ఇక్కడ అన్ని మందులు అమ్మబడును.. ఎమ్మార్పీ వర్తించదు.. రసీదులు ఇవ్వరు.. ఇది మెడికల్ మాయాజాలం.. ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఔషధ నియంత్రణ శాఖ పట్టించుకోదు. నందికొట్కూర్ నియోజవర్గం లోని మిడుతూరు ,పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాల్లోని మెడికల్ షాపుల వైపు కన్నెత్తి చూస్తున్న దాఖలాలు లేవు. జిల్లాలోని మెడికల్ షాపుల లో దందా యదేచ్ఛగా సాగుతోంది. డాక్టర్లే తమ సొంత ఆసుపత్రిలో మెడికల్ షాప్ లను ఏర్పాటు చేసుకొని వారికి వచ్చే ఫిజీషియన్ శాంపుల్స్ షాపుల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేకుండానే మెడికల్ షాప్ లు ఏర్పాటు చేయడంతో పాటు కిరాణం మాదిరిగా జనరల్ సామాగ్రి కూడా విక్రయిస్తున్నారు. మెడికల్ షాపులు ఏర్పాటు చేయాలంటే పలు నిబంధనల ప్రకారం ఔషధ నియంత్రణ శాఖకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నియమ నిబంధనలను పెద్దగా పట్టించుకోకుండా లైసెన్స్ ఇస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్ద ఎత్తున అధికారులకు ముడుపులు చెల్లించి లైసెన్స్ పొందుతున్నారు. మెడికల్ షాప్ పేరిట లైసెన్స్ పొంది మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ నడుపుతున్నారు. మందులతో పాటు సబ్బు ,పాలు ,పెరుగు ,కొబ్బరి బొండాలు ,పండ్లు, వాటర్ బాటిల్స్ తదితర జనరల్ సామాన్లు కూడా విక్రయిస్తున్నారు.చీటీ లేకున్నా : రావులకు డాక్టర్ రాసిచ్చే ప్రిస్క్రిప్షన్ (చీటీ)ఉంటేనే మెడికల్ షాప్ లలో మందులు ఇవ్వాల్సి ఉంది. ఎలాంటి చీటీ లేకుండా ఏ మందు అడుగుతే ఆ మందు ఇచ్చేస్తున్నారు. ఇచ్చే మందులకు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదు. ఒకవేళ మందులు వాడిన రోగులకు మందు వికటిస్తే తాము అమ్మ లేదని బకాయించిన సంఘటనలు అనేకం ఉన్నాయి.పేరు ఒకరిది.. షాప్ మరొకరిది : మెడికల్ షాప్ ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది. ఆ సర్టిఫికెట్ ఆధారంగానే అధికారులు లైసెన్స్ జారీ చేస్తారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివే వారికి సంబంధించిన ఫార్మసీ సర్టిఫికెట్లను అద్దె రూపేనా తీసుకొని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. సర్టిఫికెట్ లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజూరు అవుతుంది. సదర్ ఫార్మసిస్ట్ షాపులో తప్పనిసరిగా ఉండి మందులు విక్రయించాల్సి ఉంటుంది. అవగాహన కూడా లేని వారితో మందులు విక్రయిస్తున్నారు. మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన మందులు షెడ్యూల్ హెచ్ హెచ్చరికలతో సరఫరా అవుతాయి. అలాంటి మందులను డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాల్సి ఉంటుంది. ఈ మేరకు రిజిస్టర్ మైంటైన్ చేస్తూ కొనుగోలు చేసిన మందులు విక్రయించి మందులను ప్రతిరోజు రిజిస్టర్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రత్యేక రిజిస్టర్ మైంటైన్ చేయడం లేదు. కొన్ని మెడికల్ షాపుల్లో రాత్రి షాపు మూసేముందు కొన్ని మందులకు సంబంధించి బిల్లులు కట్ చేస్తే నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారు.

రహదారిని ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో రైల్వే స్టేషన్ బనగానపల్లె మండల ప్రజల కొరకు నిర్మించారు. స్టేషన్ నిర్మించి పది సంవత్సరాల అయినప్పటికీ రహదారి నిర్మించడం మర్చిపోయారు. కైప నంద్యాల కి వెళ్ళు ప్రధాన రహదారి నుంచి పావు కిలోమీటర్ వరకు మట్టి రోడ్డు గుండా స్టేషన్ కు ప్రయాణికులు చేరవలసి ఉంటుంది. ఈ దారి మట్టి రోడ్డు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అప్పుడప్పుడు బైక్ జారి కిందపడి ప్రయాణికులు గాయాల పాలవుతున్న సందర్భాలున్నాయి. వర్షాకాలంలో ఈ రహదారి బురదమయంగా తయారవుతున్నది. రహదారి వెంట వీధిలైట్లు లేకపోవడంతో రాత్రిపూట ప్రయాణం అడవి గుండా వెళుతున్నట్లు తయారయింది. సంబంధిత అధికారులు వెంటనే రహదారి నిర్మించి రహదారికి ఇరువైపులా లైట్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివ బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం ధనార్జనె లక్ష్యంగా పనిచేస్తూ ప్రయాణికుల సౌకర్యాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైల్వే స్టేషన్ నిర్మించి పది సంవత్సరాల అయినప్పటికీ రహదారి నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయకపోవడం నిర్లక్ష్యానికి కారణమని దుయబట్టారు. ఇప్పటికైనా ప్రయాణికులు ఇబ్బందులు గుర్తించి సిమెంట్ రోడ్డు గాని, తారు రోడ్డు గాని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరరు.

టిడిపి హయాంలో అనర్హులకు పథకాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గత టిడిపి ప్రభుత్వ హాయంలో సంక్షేమ పథకాలన్నీ జన్మభూమి కమిటీల ఆమోదంతో అనర్హులైన టిడిపి కార్యకర్తలకు అందజేశారని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధదారులకు నేరుగా అందుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అయన ఆదివారం మండల అధ్యక్షుడు రామిశెట్టి వీరభద్రుడు తన స్వగ్రామమైన తోడేండ్ల పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ దేవత పెద్దమ్మ తల్లికి మొక్కుబడి కార్యక్రమం సంద ర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనకు వీరభద్రుడు కుటంబ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్, ఆళ్ళగడ్డ నాయకులు గోట్లూరు సుధాకర్రెడ్డి, నరసింహారెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల నాయకులు రామిశెట్టి బలరాముడు,సర్పంచ్ గోవిందయ్య, రామిశెట్టి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ షేక్ సాహెల్,ముల్లా ఖాదర్ బాష, మండ ల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, మాజీ జడ్పిటిసి టి.రామగురివి రెడ్డి,లక్ష్మిరెడ్డి,అంకాల్రెడ్డి, మండలానికి చెందిన నాయకులు, పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల కోసమే పని చేస్తాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : అంబేద్కర్ ఆశయాల కోసమే పని చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ. చైర్మన్. విక్టరీ ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ విక్టరీ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థికంగా బలోపేతం లేక వెనకబడిన దళిత కుటుంబాలకు అండగా నిలవడమే తమ ఆశయమని అన్నారు. సీనియర్ జూనియర్ విలేకరులు శీలం శేషు, స్టార్ టుడే రిపోర్టర్ మిద్దె బాలరాజు, ప్రస్థానం రిపోర్టర్ సగినాల రవికుమార్, తెలుగు ప్రభ రిపోర్టర్ ఓబులేసు, స్టార్ ప్రభ రిపోర్టర్ యమ్మని శివన్న, తెలుగు వార్త రిపోర్టర్ వనమాల పుల్లయ్య, మావారధి రిపోర్టర్ భాష పోగు వెంకటరమణ, ఆంధ్రజ్యోతి ఛానల్ రిపోర్టర్ శ్యామ్, నరేష్ రెడ్డి విశాలాంధ్ర,సీనియర్ జూనియర్ విలేకరులు పాల్గొన్నారు.

సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో 47 మందికి కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది. సీఎం ప్రతిష్టాత్మకంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి సొంతింటి కలను నెరవేరుస్తున్నందుకు అలాగే పేద వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ పథకాలు అందిస్తున్నందుకు 36 వ వార్డు కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి సిఎం జగన్కు, నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీటవేస్తూ వారి పేరు మీదనే ఇంటి స్థలాలను ఇచ్చే విధంగా రూపకల్పన చేశారని కొనియాడారు. నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావలి,జయప్రకాశ్, మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, పాల్గొన్నారు.

గెలుపు,ఓటములు సహజం

విశాలాంధ్ర - చాగలమర్రి : పోటీలలో గెలుపు,ఓటములు సహజమని ఆళ్ళగడ్డ నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలియజేసారు.ఆదివారం చాగలమర్రి పట్టణ శివారులోని హజరత్ దస్తగిరి స్వామి (కట్ట మీద స్వామి) ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న భూమాకు టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్బాష, మౌలాలి,కొలిమి హుసేన్వలి,హనీఫ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక పాతేహాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర స్థాయి రాతి దూళం పోటీలను ప్రారంబించారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 24 జతల వృషభాలు పాల్గొనట్లు నిర్వహకులు తెలిపారు. దాతలు ఉప్పు మహబూబ్ సాహెబ్,చక్రం బీడి షబ్బీర్,కొలిమిహుసేన్వలి,షరీఫ్,సుబ్బారెడ్డి,రియాజ్,హుసేన్షా వలి, దాదా పీర్,టిడిపి నాయకులు సల్లా నాగరాజు,గుత్తి నర్సింహులు, నాగూర్,ఖలీల్,జెట్టి నాగరాజు,కసినేని ఓబులేసు,మాబులాల్,టైలర్ ఖాధర్,కొలిమి మాబాష,సున్నీ,అబ్దుల్లా,భాస్కర్రెడ్డి,గఫార్,బషీర్,పాల్గొన్నారు.

6న సీపీఐ మండల సమావేశం

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని పాతకోట గ్రామంలో ఈనెల ఆరవ తేదీన సీపీఐ పార్టీ మండల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు సీపీఐ పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ ఆదివారం తెలిపారు. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐటియుసి, జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు, కార్మికులు భారీగా తరలి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత

పాఠశాలలో పదవ తరగతి 1986-87 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక లింగం దిన్నె రోడ్డులో ఉన్న ఇరిగెల గార్డెన్స్ లో ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనానికి వందమంది పైగా స్నేహితులు హాజరై ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులలో పలువురు న్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలలో స్థిరపడిన వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ఉద్యోగ,వ్యాపార రంగాల్లో స్థిరపడి సుదూర ప్రాంతాలలో ఉన్న స్నేహితులందరూ కలుసుకొని ఆట పాటలతో ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒక దినం అన్ని మర్చిపోయి సరదాగా గడిపారు. వైపీపీఎం పాఠశాల పూర్వ విద్యార్థి ఇరిగెల ప్రతాప్ రెడ్డి, సయ్యద్ లు మాట్లాడుతూ తమ బ్యాచ్ లో చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన స్నేహితులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. తమతో పాటు 10వ తరగతి చదివిన మిత్రులు ఈ సమ్మేళనంలో న్యాయవాది సేపూరి విజయ మోహన్, కోటేశ్వరరావు, పుల్లా రెడ్డి, చంద్ర, పురోహితులు వారణాసి ప్రసాద్ శర్మ, కాశింవలి, సత్యం, చాటకొండ సురేష్,మహబూబ్ షరీఫ్ పేరుపేరునా పలకరించారు.

భౌతికాయానికి నివాళి

విశాలాంధ్ర - బనగానపల్లి : పట్టణంలోని కీ.శే.రెడ్డి అబ్బాస్ బేగ్ కుమారుడు ఇలియాజ్ బేగ్ (64సం) అకస్మాత్తుగా మరణించడంతో వారి భౌతికయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేసిన బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి. రాజారెడ్డి. పట్టణ వైస్ ప్రెసిడెంట్ బురాన్ ద్దీన్, రాయలసీమ సలాం, విష్ణు వర్ధన్ రెడ్డి,ఖైదర్ అలీ, సాదక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, జూన్ 2023

దుకాణ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న వేళ ఎమ్మినూర్ పట్టణంలో ఉన్న విత్తన దుకాణ యజమానులు నిర్మిత రేటు కంటే అధిక ధరలకు కు అమ్ముతున్న విత్తన దుకాణ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు పలు రకాల విత్తనాలను నిర్మిత ధర కంటే అధిక ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని వారు తెలిపారు. మార్కెట్లో బ్రాండ్ గా ఉన్న విత్తనాలకు ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న విత్తనల దుకాణ యజమానులు కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అంటగడుతున్నారని, దీనిపైన వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అలాంటి యజమానుల పైన చర్యలు తీసుకోని దుకాణాలను సీజ్ చేయాలని వారు తెలిపారు. నకిలీ విత్తనాలకు ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నా దుకాణలు కేరాఫ్ అడ్రస్ గా మారాయని,గతంలో నకిలీ విత్తనాల వల్ల అనేక మంది రైతులు నట్టేయడం మునగడం జరిగిందని కాబట్టి సంబంధిత అధికారులు నకిలీ విత్తనాలను అధిక ధరలను అరికట్టాల్సిన బాధ్యత వారి పైన ఉందని,అధికారులు అధిక ధరలు, నకిలీ విత్తనాలను అరికట్టలేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ: రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రి జ్ భూషణ్ శరణ్ సింగ్

ను తక్షణమే అరెస్టు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. ఆదివారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంభాల మండపం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్టను మంట కలిపారని విమర్శించారు.యువ క్రీడాకారిణులపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ పై శాఖ పరమైన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి, నజీర్ నాయకులు అహ్మద్, దస్తగిరి, ఇమ్రాన్, రమేష్, నిషార్, ఇస్మాయిల్, ఏఐవైఎఫ్ నాయకులు రవి పాల్గొన్నారు.

కేఎస్ఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం యువనేత కాటసాని శివ

నరసింహా రెడ్డి వారి నివాసంలో కలసిన ఓర్వకల్ మండలంలోని పలువురు యువకులు వచ్చే వారంలో ఓర్వకల్ లో నిర్వహిస్తున్న కె ఎస్ ఎన్ ఆర్ సమ్మర్ స్పెషల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిలుగా రావాలని యువనేత ను ఆహ్వానించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, రాజు, సతీష్, భాష, వైఎస్సార్ సీపీ నాయకులు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చిన యువనేత కాటసాని శివ నరసింహా రెడ్డి అన్వర్ బాషా, కృష్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : చలో ఎమ్మిగనూరు బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గుడిపి సామేలు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రవికుమార్, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు మోహన్, నియోజకవర్గ ఇన్చార్జీ వల్లెపాడు లక్ష్మన్న, నియోజకవర్గ కార్యదర్శి యాకోబు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దకడబూరులోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఛలో ఎమ్మిగనూరు బీసీ గర్జన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న ఎమ్మిగనూరులో బీఎస్పీ ఆధ్వర్యంలో బీసీ గర్జన సభ జరుగుతుందని, ఈ సభకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆర్జే మల్లికల్ మరియు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలకు బహుజన్ సమాజ్ పార్టీ రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు కేటాయిస్తామని రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి గత నెలలో జరిగిన బహుజన రాజ్యాధికార యాత్రలో

బహిరంగ ప్రకటన చేయడం జరిగిందని గుర్తు చేశారు. అందుకే మొట్టమొదటిగా కర్నూలు జిల్లాలో బీసీ గర్జనను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంచుతూ పెద్దకడబూరు మంత్రాలయం మండలాలలో వారు ప్రచారం నిర్వహించారు. వచ్చే ఆదివారం ఎమ్మిగనూరు పట్టణానికి మంత్రాలయం నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చి బీసీ గర్జనను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు రత్నం, అయ్యప్ప, ఎంపీ యువరాజు, కిరణ్ కుమార్, చిన్నతుంబలం ఈరన్న, ఆనందు, లక్ష్మన్న, కల్లుకుంట ఆనంద్, అనిల్ కుమార్, ప్రభు, రామాంజనేయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో నెలకొని ఉన్న త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాగించాలని కుడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం గూడూరు పట్టణంలో వైసిపి నాయకులు జానీ కిరాణం , జనరల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుడా చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. గూడూరు పట్టణానికి చేరుకున్న కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి వైసిపి నాయకులు జానీ మరియు స్థానిక వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రం కాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా బోర్లను నీటి నిల్వలకు సంబంధించిన పథకాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. త్రాగు నీటి సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణంలో అడ్డగోలుగా కుడా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న వెంచర్లకు నోటీసులు

పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ జూలపాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఆబేలు, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు కలాం, కుమార్ నాయకులు దండు ముకుందా, తిమ్మారెడ్డి, బండి రాజు, ప్రతాప్, మణిరాజు, చంద్ర, భాష మరియు స్థానిక వైసిపి నాయకులు నేతలు కోట్ల హర్ష వర్గం సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ

పోషణ వారి బిడ్డలదేనని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ వైద్యులు శంకర్ శర్మ అన్నారు. ఆదివారం కర్నూల్ నగరం బి క్యాంపు లోని మన వృద్ధుల ఆశ్రమం నందు నిత్యావసర సరుకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక నాగరికతలో నేటి యువతరం వృద్ధులకు గౌరవం ప్రేమ ఆప్యాయతలను పంచడం లేదని,ఈ కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ను తీసుకొచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు వచ్చే సమస్యలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మన దేశ నాగరికత మార్పు చెందడం, విభేదాలతో ఉమ్మడి కుటుంబాలు చిన్న భిన్నం కావడానికి దారితీస్తున్నాయని తెలిపారు.తల్లిదండ్రులకు వృద్ధప్యం శాపంగా మారకుండా చూడవలసిన బాధ్యత వారిపిల్లలదేనన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర- హొళగుంద : మండలంలోని నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి పూజారుదు జలాభిషేకం పంచామృతాభిషేకం పసుపు, బండారార్చన రుద్రాభిషేకం పూలమాలతో ఘనంగా పూజించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి భజనకార్యక్రమాలు జరిగాయి.

చిన్నకడబూరు లో పరుగు పందెం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని

పరుగు పందెం నిర్వహించారు. పరుగు పందెంలో నాగయ్యగారి బాలరాజు మొదటి స్థానంలో నిలవగా, గుండయ్యగారి వీరాంజనేయులు రెండో స్థానంలో నిలిచారు. పరుగు పందెంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

శాస్త్రోక్తంగా ప్రతిష్ఠోత్సవాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండలంలోని కొండపల్లే, ఇంజేడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. ఆదివారం వేద పండితులు వెల్లాల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో ప్రాతకాల పూజలతో ప్రారంభించి యంత్రాభిషేకం, ఆవాహిత దేవత హెూమాలు, మండప ఆరాధన, ధాన్యాధివాసం, పుష్పదివాసం, విగ్రహ ప్రతిమలకు గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవాంచి రామమోహన్ శర్మ, ఇందిర కంటి శశికాంత్ శర్మ, మురళీధర్ రావు, అనంతయ్య పండితులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు గ్రామోత్సవంలో పాల్గొన్నారు

SHARE CERTIFICATES MISSING

Notice hereby given that shares Folio No. 0001247, Certificate No. 8226, Distinctive No□s. 1194603-1194702, Certificate No. 8227, Distinctive No□s. 1194703-1194802, Certificate No. 8228, Distinctive No□s. 1194803-1194902, Certificate No. 8229, Distinctive No□s. 1194903-1195002, Certificate No. 8230, Distinctive No□s. 1195003-1195102, total certificates 05,Total No.of Shares 500 of **ANU GRAHA VALVE CASTINGS LIMITED,COIMBATORE** in the name of **C.VEERAIAH**,Kurnool have been reported lost / misplaced in Transit vide at Kurnool who ever rec eivedthe same documents,please send to **C.VEERAIAH**, Door No.52/108,Yelukuru Gate, Kurnool.

యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర వెల్దుర్తి రూరల్ : వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వద్ద లారీ బైక్ ను ఢీకొన్న ప్రమాదంలో నరసింహులు అనే యువకుడికి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి.ఆ యువకుడు మరొకరితో కలిసి గ్రామంలోని సంతబజార్ నుంచి రెడ్డివీధి మీదుగా రామళ్లకోట రోడ్డుపైకి ద్విచక్రవాహనం పోనిచ్చాడు. అయితే రామళ్లకోట వైపు నుంచి వస్తున్న లారీ ఆ బైకు ఢీకొట్టగా ఆ బైక్ లారీ కింద ఇరుక్కుపోయింది. ఆ యువకుడు కొంత దూరం వరకు బైక్ కింద రోడ్డుపై నలుగుతూ లారీతో పాటు ముందుకు రాగా అతని వీపు బాగం, ఎడమ మోచేతి వద్ద నుజ్జునుజ్జు అయి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. ఆ యువకుడు తీవ్ర రక్తస్రావంతో రోడ్డుపై అల్లాడుతుండగా కాలనీవాసులు 108 అంబులెన్సుసమాచారం ఇచ్చి అతనికి నీరు త్రావి ధైర్యం చెప్పారు. ఇంతలో ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బందిని ప్రమాద సంఘటనస్థలానికి పంపి గాయపడిన యువకుడిని స్థానికులుకుటుంబసభ్యుల సహకారంతో ఆటోలో వెల్దుర్తిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకు రాగాఅక్కడ వైద్యసిబ్బంది ప్రథమచికిత్స అందించాక మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఆ యువకుడిని తరలించారు.

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : గతేడాది నుండి రాష్ట్ర ప్రభుత్వం భూముల,నిర్మాణాల మార్కెట్ విలువ తోపాటు యూజర్ చార్జీలు పెంచింది. ఇది చాలదన్నట్లు ఈనెల ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెంచండతో ప్రజలు భరించలేనంతగా ఇంటి పన్నులు పెరుగుతాయని ఆదివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆందోళన వ్యక్తపరిచారు. బిఎఎస్ కళ్యాణ మండపంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం వి పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎం నాగరాజు అధ్యక్షత వహించారు.చాంబర్ ఆఫ్ కామర్స్, రియల్ ఎస్టేట్,హెూటల్స్,ట్రోల్ బంకులు న్యాయవాదులు వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా సీనియర్ న్యాయవాది ఈ నాగేంద్రనాథ్,ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ నాయకులు డి వెంకటశ్వామి, వివీఎస్ ఎస్ నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎస్ చందు భాష మాట్లాడుతూ ప్రజలకు ముందు సమాచారం ఇవ్వకుండా ఆదాయం పెంచుకోవడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటా భూముల మార్కెట్ విలువతో పాటు ఇండ్ల పన్నులు పెంచుతుందని విమర్శించారు. ప్రస్తుతం భూముల మార్కెట్ విలువ పెరగడంతో ఇంటి పన్ను,నీటి పన్ను,డ్రైనేజీ పన్ను గ్రంథాలయం పన్నులు పెరుగు తాయనీ,ఈ విషయం ప్రజలకు ముందుగా తెలపడం

లేదన్నారు. నగర మేయర్,కార్పొరేటర్లు, శాసనసభ్యులు ఈ విషయంపై మున్సిపల్ కౌన్సిల్లో సమావేశంలో చర్చకు పెట్టకపోవడం బాధాకరమన్నారు.కార్పొరేటర్లకు శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇచ్చి, వారు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు బాలసుబ్రమణ్యం,పెట్రోల్ బంకుల ఓనర్ అసోసియేషన్ నుండి జక్కం సురేష్ హెూటల్స్ రంగం నుండి జి అబ్బాస్ అలీ ఖాన్,రియల్ ఎస్టేట్ రంగం నుండి జయన్న కాలనీల అసోసియేషన్ నుండి కే రంగస్వామి, రమణ గౌడ్జి,అబ్దుల్ ఖయూం భాష,కె రామాంజనేయులు,కే రామాంజనేయులు,కన్నా దేశాయ్ కె విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రజక ప్రతిభ పురస్కారాలకు ధరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పదవతరగతి లో అధిక మార్కులు సాధించిన కర్నూలు నంద్యాల జిల్లాలోని రజక

కులానికి చెందిన విద్యార్థులు జూన్ 31తేదీ లోపు రజక ప్రతిభ పురస్కారాలకు నమోదు చేసుకోవాలని రజక విద్యసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సీపీ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు నగరం లోనీ జోహరపురం గ్రామ సమీపంలో లో గల బాలాజీ విల్లాస్ లోని కార్యాలయం లో రజక విద్యసేవ సమితి కార్యాలయం లో రజక ప్రతిభ పురస్కారాలకు సంబందించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యసెవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు గిరిధర్ కుమార్ లు విచ్చేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు సీపీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు నంద్యాల జిల్లాలో పదవ నందు 450 అపై మార్కులు సాధించిన రజక విద్యార్థులకు , ఇంటర్ లో 850 మార్కులు దాటిన విద్యార్థులకు, డిగ్రీ లో 80 శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి, మరియు ఎంసెట్ నందు మెడిసిన్,ఇంజనీరింగ్ నందు 10 వేల లోపు ర్యాంకు లు సాధించిన రజక విద్యార్థులకు జిల్లా రజక చైతన్య సంగం తరపున గత నాలుగు సంవత్సరాలు గా ప్రతిభ పురస్కారాలను రజక కార్తీక వన మహెూత్సవం సందర్భంగా పురస్కారాలు ఇచ్చేవరమని అన్నారు. ఐతే ఈ సంవత్సరం నుంచి ప్రతిభ పురస్కారాలు ఇచ్చేందుకు రజక విద్య సేవా సమితి నీ స్థాపించి ఇక పై ప్రతిభ సాధించిన రజక విద్యార్థులకు విద్య సేవాసమితి పేరిట పురస్కారాలు అందజేయనున్నట్లు సీపీ వెంకటేష్ తెలిపారు. కావున అర్హులైన కర్నూలు ,నంద్యాల జిల్లాలోని విద్యార్థులు ఈ నెల 31 వ తేది లోపు తమ వివరాలను ఇంటినెంబర్ 41-473బి119,సాయిబాబా సంజీవనగర్ అను అడ్రెస్స్ కు పంపాలని అన్నారు. ఇతర వివరాలకు 9110396511,7780506001, 850027240,9642528240 అను నెంబర్ లకు సంప్రదించ గలరని సీపీ వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు మాలంగిరి గణేష్,కార్యదర్శి ఎల్లన్న,అడ్వకేట్ జగదీష్, నాగాటూరు వెంకటేష్,శివప్రసాద్, పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణ మహెూత్సవంలో నీరాజనం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో శ్రీనివాస కళ్యాణం మహెూత్సవాన్ని

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పట్టణ నడిబొడ్డ మున్సిపల్ మైదానంలో వేద పండితుల వేదమంత్రాలతో,డప్పు వాయిద్యాలతో ఆదివారం అట్టహాసంగా కొనసాగింది. మంగళ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి శ్రీనివాస,అలివేలు మంగ స్వామివారిలను ఊరేగింపుగా బయలుదేరి మున్సిపల్ మైదానం చేరుకుని భక్తాదుల వెంకటేశ్వర స్వామి నామాలతో ఘనంగా నిర్వహించారు. హిందూ సంప్రదాయ ప్రకారం చిన్నారులకు వేషధారణ నిర్వహించి వేదికపై కళాకారుల గానాలతో ఎంతగానో ఆకట్టుకుంది. కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థాన జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి చేతుల మీదుగా అలివేలు మంగ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమానికి పట్టణంలో ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస కళ్యాణ మహెూత్సవంలో ఎటువంటి అసంఘటిత కార్యకర్తలకు తావు లేకుండా డిఎస్పి శివ నారాయణ స్వామి సమక్షంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులకు ద్రవ పదార్థాలు అల్పాహారం పలు రకాల సేవ కార్యక్రమాలను వివిధ రకాల వ్యాపారస్తులు నిర్వహించారు. కళ్యాణ వేదిక ప్రాంగణం జన సందోహంతో కిక్కిరిసి బార్గెట్స్ బయట నిల్చుండి వెంకటేశ్వర, అలివేలి మంగమ్మ అమ్మవారు ఆశీర్వాదాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పరిశ్రామికవేతలు ఎమ్మెల్యే సతీమణి శైలజా రెడ్డి,శ్రీకాంత్,రెడ్డి విట్ట రమేష్,డిఎస్పి శివ నారాయణస్వామి, శేషిరెడ్డి,గుడిసె కృష్ణమ్మ,ప్రకాష్ జైన్, మునిసిపల్ చైర్మన్ శాంత పలువురు అచ్చరత మహారథులు కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేశారు.

పల్లెల్లో ఘనంగా ఏరువాక పౌర్ణమి సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : ఏరువాక పౌర్ణమి పండగ సందర్భంగా రైతులు పొలాలలో ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం కే మార్కాపురం గ్రామం లో రైతులు మరియు నియోజకవర్గ మండల,గ్రామాల వారికి ప్రజలకి శుభాకాంక్షలు తెలిపిన పాణ్యం నియోజకర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక రైతు సుఖసంతోషాలతో ఏరువాక పౌర్ణమి పండుగని ఘనంగా జరుపుకునేందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక రైతు ఈ సంవత్సరం పంటలు బాగా పండించే మంచిగా వారు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, తెలుగు యువత రాష్ట కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,సల్కపురం దేవేందర్ రెడ్డి,పెద్ద కొట్టల రంగ రెడ్డి, పాండు నాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని బల్లెకల్లు, అలసంద గుత్తి పలు గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాలను రైతులు ఘనంగానే జరుపుకున్నారు. రైతు నేస్తాలైన ఎద్దులను పరుగు పందెం కార్యక్రమాలు నిర్వహించడం గత కొన్ని ఏళ్లుగా వస్తున్నాను నేటికీ తూచా తప్పకుండా కొనసాగిస్తున్నారు. గెలుపొందిన ఎద్దులను ఊరేగిస్తూ గ్రామాల్లో వెలిసిన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. బల్లెకల్ గ్రామ సర్పంచ్ లోకేష్, బాసరకోడు గ్రామ సర్పంచ్ రామ్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి వర్గాలకు కులాలకు మతాలకు చెందినది కాదని గ్రామంలోని కలిసికట్టుగా ఐకమత్యంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు . ఇదే తరహా లోనే భవిష్యత్తులో కూడా ఐకమత్యంతో అన్నదమ్ముల మాదిరిగా పలు కార్యక్రమాలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో ఏరువాక పండుగను ఆదివారం ప్రజలు భక్తులు ఘనంగా జరిపారు. రైతన్నలు ఎద్దులను శుభ్రపరిచి వివిధ రంగుల రంగులను అద్ది బసవన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఊరు వాకలిలో ఎద్దుల భారీ ఊరేగింపు జరిగింది. హెూలగుందలో రైతు గుడ్లూరు వీరప్పకు చెందిన ఎద్దు ఎద్దుల ఊరేగింపు ప్రదర్శనలు మొదటి స్థానం పొందినందుకు రాత్రి ఈరప్ప ఎద్దులను మేళ తాళాలు పూలమాలలో వేసి పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. మండలంలో ఏరువాక పూర్ణమి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఏరువాక పౌర్ణమి లో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఎస్సై శ్రీనివాసులు పోలీస్ బందోబస్తు నిర్వహించారు పంపాపతి రోడ్డు మరమ్మతు చేశారు.

విశాలాంధ్ర - పాములపాడు : ఏరువాక పౌర్ణమి రైతుల పండుగని ఈ పండుగను రైతులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని టిడిపి జిల్లా అధ్యక్షులు గౌరవ వెంకట్ రెడ్డి అన్నారు, ఏరువాక పున్నమి పురస్కరించుకొని రైతులతో మండల కేంద్రమైన పాములపాడు లో ఆదివారం ఆయన ఏరువాక పండగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పార్టీ పరిశీలకులు దేవెళ్ళ మురళి, మండల అధ్యక్షులు చెల్లె హరినాథ్ రెడ్డి, నియోజక వర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ జయసూర్య,రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు జకీర్, నాయకులు శివశంకర స్వామి, రాము చౌదరి ,నంద్యాల మైనారిటీ సెల్ కార్యదర్శి బషీర్ అహ్మద్, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రుద్రవరం : నాడు అధికారం వచ్చిన వెంటనే రైతన్నలను రాజులను చేస్తామని చెప్పి నేడు అదే ప్రభుత్వం రైతుల అభివృద్ధికి నోచుకోకుండా చేస్తూ రైతుల పరిస్థితి అదో గతిపాలు చేస్తున్న దరిద్రపు పరిపాలన రాష్ట్రంలో నేడు కొనసాగుతుందని మాజీమంత్రి భూమా. ఆదివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలో కాడెద్దుల సేద్యం చేసి ఏరువాక పౌర్ణమిని ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి రామసుబ్బారెడ్డి రంగనాయకులు ఎర్రం ప్రతాపరెడ్డి సర్పంచులు చంద్రమోహన్ పక్కిరన్న పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : నాగలి, భూమాత, ఎద్దులకు పూజ చేసి ప్రతి రైతు తమ వ్యవసాయ పనులు ప్రారంభించే శుభదినం ఏరువాక. ఈ ఏడాది రైతుల పంటలు బాగా పండాలని అన్నదాతలకు టీడీపీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మానంద రెడ్డి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోలో రైతులకు 20 వేల రూపాయలు ప్రకటించిందని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు రైతు నాయకులతో, గోస్పాడు, నంద్యాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో నారా చంద్రబాబునాయుడు ఫోటోకు పాలాభిషేకం చేశారు. రైతులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే రైతుల అభివృద్ధి అని, రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే

విశాలాంధ్ర - ప్యాపిలి : వైసిపి పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు చేసిందేమీ లేదని అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని జగన్ రైతు ద్రోహిని డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి విమర్శించారు. ఆదివారం జలదుర్గం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ యాదవ,టిడిపి నాయకులు ఆర్ ఇ రాఘవేంద్ర, ఆర్ఇ నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, గొల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్య, ఖాజాపీర్, అంకిరెడ్డి, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.